క్లుప్తంగా

పాడేరు అసెంబ్లీ అభ్యర్థి విశ్వేశ్వరరాజు ప్రచారం నేడు

కొయ్యూరు: పాడేరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం.విశ్వేశ్వరరాజు శనివారం బూదరాళ్ల పంచాయతీలో కన్నవరం, అన్నవరం, గొర్రెల మెట్ట, చౌడుపల్లి, సాకులపాలెం, పిడుగు రాయి. కుసుకూరు, బాలారేవుతో పాటు మరికొన్ని గ్రామాల్లో ప్రచారం చేస్తారని పార్టీ మండల అధ్యక్షుడు జల్లి బాబులు శుక్రవారం తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

రహదారులు జలమయం



అరకులోయలో కురుస్తున్న వర్షం

అరకులోయ రూరల్: మండలంలో శుక్ర వారం కుండపోత వర్షం కురిసింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కురిసిన వర్షానికి రహదారులు జలమయమ య్యాయి. వర్షానికి అరకు వారపు సంతలో వ్యాపారులు, గిరిజనులు ఇబ్బందులు పడ్డారు. వ్యాపారం అంతంతమాత్రంగానే జరిగినట్టు దుకాణదారులు చెప్పారు. సుదూరం నుంచి వచ్చిన గ్రామస్తులు కొంత ఇబ్బంది పడ్డారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు పంటల సాగుకు ఎంతగానో ఉపయో గపడతాయని రైతులు చెబుతున్నారు.

జి.మాడుగుల: మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం ఉరుములు, మెరుపులు, భయం కర శబ్దాలతో పిడుగులతోను ఈదురగాలతో శుక్రవారం వర్షం కురుస్తుంది. దీంతో గ్రామాల్లో వీధి రోడ్లు జలమయమయ్యాయి. గడుతూరు పంచాయతీలో పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. పొలాల్లో వర్షపునీరు చేరడంతో రైతులు ఆనం దపడ్డారు.


బాంబ్‌స్క్వాడ్ తనిఖీలు



గుర్తేడు -దారగడ్డ రహదారిలో తనిఖీలు నిర్వహిస్తున్న బాంబుస్క్వాడ్

వై.రామవరం: మండలంలోని గుర్తేడు నుంచి దారగడ్డ వెళ్లే ప్రధాన రహదారిలో గుర్తేడు ఎస్‌ఐ సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసు జాగిలాల సహాయంతో శుక్రవారం బాంబు స్క్వాడ్ జోరుగా తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపించడంతో జిల్లా పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్టు ఎస్‌ఐ తెలిపారు. ప్రధాన రహదారిలో వచ్చివెళ్లే వాహనాలను, అనుమానస్పద ప్రదేశాలను, కల్వర్టులను తనిఖీ చేశారు. అపరిచితులు, అనుమానస్పద వ్యక్తులపై గట్టి నిఘా విధించారు. ఈ తనిఖీల్లో స్టేషన్ సిబ్బంది, పోలీసు జాగిలాలు, బాంబు స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

సీపీఎం నేతల ప్రచారం



గ్రామంలో ప్రచారం చేస్తున్న సీపీఎం అరకు ఎంపీ అభ్యర్థి అప్పలనర్సయ్య

గూడెంకొత్తవీధి: జర్రెల పంచాయతీ డబ్బగొంది, రాళ్లగెడ్డ, కొండ్రుపల్లి, గిలగొంది, బోడెలగొంది, అప్పంపల్లి, గడ్డిమామిడి గ్రామాల్లో సీపీఎం అరకు ఎంపీ అభ్యర్థి పాచిపెంట అప్పల నరసయ్య శుక్రవారం ప్రచారం నిర్వహించారు. తనకు అవకాశం ఇస్తే ప్రజా సమస్యలపై పోరా టం చేస్తామన్నారు. సత్యనారాయణ, చంటి బాబు, బోదయ్య పడాల్ పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాలు

ఎటపాక: ఆదివాసీ గ్రామాల్లో సీపీఐ ఎమ్ఎల్ మాస్‌లైన్ పార్టీ సంయుక్త మండలాల డివిజన్ కార్యదర్శి కొండ చరణ్, నేతలు శుక్రవారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ ఆది వాసీ గ్రామాల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమస్యలతో ఆదివా సీలు ఇబ్బందులు పడుతున్నారని, అధికా రులు స్పందించాలన్నారు. సాయన్న, శివ, భీమరాజు, శపావని, మంగ,శాంతి ఉన్నారు.



పెదగూడలో ప్రగతి పరవళ్లు

- గ్రామాల్లో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం పెద్దపీట
- ఏళ్ల నాటి సమస్యలకు మోక్షం
- గిరిజనుల హర్షాతిరేకాలు



గత్తుమలడ గ్రామానికి వేసిన తారురోడ్డు



జర్రిపాడలో ప్రభుత్వ పాఠశాల

ముంచంగిపుట్టు: అభివృద్ధి, సంక్షేమ ఫలాలు చిట్ట చివరి లబ్ధిదారులకూ అందాలని, గ్రామాల్లో అన్ని రకాల మౌలిక సదుపాయలు కల్పనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం. గడిచిన ఐదేళ్లలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి గిరిజన గ్రామాల స్థితిగతులనే మార్చిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభు త్వానికే దక్కుతుంది. దశాబ్దాలుగా వెంటాడిన అనేక సమస్యలను ప్రభుత్వం పరిష్కరించింది. శివారు గ్రామాలు అభివృద్ధి పథంలో పరుగులు తీస్తున్నాయి. ముంచంగిపుట్టు మండలం పెదగూడ పంచాయతీలో 14 గిరిజన గ్రామాలున్నాయి. 2,618 మంది జనాభా నివస్తున్నారు. ఒకప్పుడు మండల కేంద్రానికి పరుగులు పెడితే గాని పనులు జరిగేవి కావు. రహదారి సైతం రాళ్లు తేలి అధ్వానం గా ఉండేది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో చంద్ర బాబు పాలనలో పెదగూడతో పరిసర ప్రాంతాల్లో ఒక్క అభివృద్ధి పని జరగలేదు. రహదారులు, తాగు నీటి సమస్యతో సతమతమయ్యేవారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి. దశా బ్దాలుగా పరిష్కారానికి నోచుకోని సమస్యలన్నీ వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వం పరిష్కరించడంతో సీఎం జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

కోట్లాది రూపాయల నిధుల మంజూరు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఆధికా రంలోకి వచ్చిన తరువాత రూ.4కోట్ల నిధులతో పెదగూడ నుంచి కొత్తురు జంక్షన్ వరకు తారురోడ్డును వేశారు.పం చాయతీ పరిధిలో గత్తుమలడ, జర్రిపడ, బకుబెడ, గలగండ, సారధి గ్రామాలకు సైతం సుమారు రూ.8కోట్లతో పక్కా తారురోడ్డు వేశారు.బకుబెడ గ్రామానికి రూ.7లక్షలతో నీటి సమస్య తీరింది. జర్రిపాడకు రూ.10 లక్షలు, దొరగూడకు రూ.7లక్షలు, ధింసాపుట్టుకు రూ.4లక్షలు, గలగండకు రూ.10లక్షలు, జంగంపుట్టుకు రూ.7లక్షలు, గొదిపుట్టుకు రూ.7లక్షలు, గత్తుమలడకు రూ.6లక్షలు, పనసకు రూ.2లక్షలు, పెదగూడకు రూ.2.30లక్షలు, బంధవీ దికు లక్ష రూపాయలు చొప్పున పంచాయతీ జెడ్పీ ,ఎంపీపీ నిధులను వెచ్చించి ఇంటింటికి తాగునీరు అందించారు. దీంతో ఆయా గ్రామాల్లో నీటి కష్టాలు తీరాయి.పెదగూడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలకు నాడు-నేడు నిధులు రూ.23లక్షలతో పక్కా భవనాలు, వసతులు కల్పించారు. జర్రిపాడ జీపీ పాఠశాలకు నాడు-నేడు నిధులు రూ.19లక్ష లతో విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు కలి ్పంచారు. గూడమాలిపుట్టు గ్రామానికి రూ.5లక్ష లతో 100 మీటర్ల సీసీ ర్యాంపు వేశారు. సారధి గ్రామంలో రూ.2లక్షలతో, జర్రిపాడలో రూ.2లక్ష లతో, పెదగూడలో రూ.2లక్షలతో, గత్తుమలడలో రూ.2లక్షలతో సీసీ రోడ్లు వేశారు. పెదగూడ పం చాయతీ కేంద్రంలో హెల్త్ సబ్ సెంటర్, అంగన్‌వాడీ కేంద్రం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రూ.12లక్షలతో నిర్మించి, ప్రారంభించారు. మొత్తం ఆరు సెల్ టవర్ల వేయడంతో సమా చార వ్యవస్థ పూర్తిగా గిరిజన గ్రామాలలోకి అందు బాటులోకి వచ్చింది. గతంతో పోలిస్తే పెదగూడ పం చాయతీలో పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కలగడంతో గిరిజనులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

పెదగూడ పంచాయతీలో వివిధ పథకాల ద్వారా పొందిన లబ్ధి

అమ్మఒడి	1600	రూ.1,68,00,000
వైఎస్సార్ చేయూత	362	రూ.3,38,32,250
వైఎస్సార్ పెన్షన్	1208	రూ.3,11,32,500
రైతు భరోసా	1932	రూ.2,80,14,000
విద్యా దీవెన, వసతిదీవెన	216	రూ.. 4,3,20,000
కోవిడ్ సాయం	687	రూ.6,8,70,000
వాహనమిత్ర	36	రూ.3,60,000
జగనన్న చేదోడు	18	రూ.1,80,000
వైఎస్సాఆర్ బీమా	6	రూ.6,00,000



పెదగూడలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం

శరవేగంగా అభివృద్ధి



టీడీపీ ప్రభుత్వ హయాంలో మా పంచాయతీలో కనీస మౌలిక సదుపాయాలు లేవు. పెదగూడ పంచాయతీ కేంద్రా నికి తారురోడ్డు రావడంతో కష్టాలు తీరాయి. పం చాయతీ మొత్తం సమాచార వ్యవస్థ వచ్చింది. గ్రామ సచివాలయం, ఆర్‌బీకే, వెలెనెస్ సెంటర్‌ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ప్రతి గ్రామానికి తాగునీటి బోర్లు వేయడం, నీటి పథకాలు ఏర్పాటు చేయడం జరిగింది. పెదగూడ, జర్రిపాడ పాఠశాల లకు నాడు-నేడుతో అన్ని రకాల మౌలిక సదు పాయాలు కలిగాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాల నలో ముఖ్యమంత్రి జగనన్నతో పంచాయతీని అభి వృద్ధి పథంలో నడిపించాం. ఎన్నడూ ఊహించని విధంగా గ్రామాల్లో శరవేగంగా అభివృద్ధి జరిగింది.

– మండి బాబూరావు, సర్పంచ్, పెదగూడ పంచాయతీ, ముంచంగిపుట్టు మండలం

జగనన్నకు రుణపడి ఉంటాం



మా గ్రామానికి నిత్యం తాగునీరు, రోడ్డు సమస్య లతో తీవ్ర ఇబ్బందులు పడుతూ ఉండేవారం. టీడీపీ ప్రభుత్వ హయాంలో పాలకులకు, అధికారులకు పలుమార్లు వినతులిచ్చినా సమస్యలు పరిష్కారా నికి నోచుకోలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధి కారంలో వచ్చిన తరువాత గ్రామంలో నీటి సమస్య పరిష్కారమైంది. సుమారు రూ.2లక్ష లతో తాగునీటి పథకం ఏర్పాటు చేశారు. గ్రామానికి తారు రోడ్డు వేశారు. ప్రభుత్వ పథ కాలు అన్ని అందుతున్నాయి. గ్రామంలో సమస్య లన్నీ పరిష్కారమయ్యాయి. సీఎం జగనన్నకు రుణపడి ఉంటాం.

– దడియా కృష్ణారావు, జర్రిపాడు, పెదగూడ పంచాయతీ, ముంచంగిపుట్టు

జగనన్న ప్రభుత్వానికే పట్టం కడదాం



జర్రాయిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు



గ్రామస్తులతో మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, నాయకులు



రాప గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



గుత్తులపుట్టులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



గొల్లపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ కుమారి, నాయకులు

అరకులోయ రూరల్: మనందరి ఓటు జగనన్నకే వేద్దామని వైఎస్సార్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్ చెప్పారు. మండలంలో సుంక రమెట్ట, కొత్తభల్లుగుడ పంచాయతీలతో పాటు అరకులోయ పట్టణంలో స్థానిక నాయకులతో కలిసి ఆయన శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ నన్న ప్రభుత్వంతోనే అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమం, అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి సాధ్యమైం దన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్న పాలనకే పట్టం కడదామని పిలుపు నిచ్చారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలి పించాలని అభ్యర్థించారు. వైస్ ఎంపీపీ రామన్న, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు గాసీ, నాయకులు తిరుపతి, రామ్మూర్తి, అర్జున్, పూర్ణ పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని రాప పంచాయతీ కోట గరువు, మోదలకాలనీ, సూకురు పంచాయతీ నడుం వీధి, వట్రాయిపుట్టు తదితర గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్నతోనే మన్య ప్రాంతం అభివృద్ధి జరిగిందని, ప్రజా సంక్షేమం సాధ్యమైం దన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగలను గెలిపిం చాలని గ్రామస్తులను అభ్యర్థించారు. జేసీఎస్ మం డల ఇన్‌చార్జి కిల్లో రామకృష్ణ, సర్పంచ్ రేగం రమేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, మాజీ జెడ్పీటీసీ కాసులమ్మ, నాయకులు మత్స్యలింగం, చిన్నయ్య, చిన్నేశ్వరరావు, రాజారావు, శ్రీను తదిత రులు పాల్గొన్నారు.

పాడేరు: మండలంలోని గుత్తులపుట్టు సచివాలయ పరిధిలోని గ్రామాల్లో వైస్ ఎంపీపీ కుంతూరు కన కాలమ్మ స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ఎన్ని కల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సుప రిపాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు అందరూ వైఎ స్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూ జారాణి, పాడరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్య రాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని అభ్యర్థిం చారు. ఎంపీటీసీ సభ్యు రాలు సల్లా చిట్టమ్మ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చా ర్జి లకే రామసత్యవతి, గ్రామ సచివాలయ కనీ ్వనర్ కోడా సుశీల, నాయకులు మత్స్యరాజు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని సొలభం పంచాయతీ జర్రాయి, సొడంగి, చీతబంద, నెయ్యలబంద, బొం దులపనుకు తదితర గ్రామాల్లో మండల పార్టీ అధ్య క్షులు నుర్మని మత్స్యకొండంనాయుడు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమప్రదాత, అభివృద్ధి సారథి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజ లకు నవరత్నాల పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర సర్వ తోముఖాభివృద్ధికి కృషి చేశారన్నారు. రానున్న ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును భారీ మెజార్టీతో గెలి పించి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుం దామని పిలుపునిచ్చారు. ఎంపీటీసీ మత్స్యరాస విజ యకుమారి, జెసీఎస్ కన్వీనర్ కళ్యాణం, నాయకులు చినబాబు ఆచారి, మహిళా అధ్యక్షురాలు నీలమ్మ, మన్మధరావు, చినమత్స్యకొండబాబు, రమణ, బం గార్రాజు పాల్గొన్నారు

గూడెంకొత్తవీధి: మండలంలో గోళ్లపల్లి ,పెద్దలంక, పెబ్బంపల్లి , చెలకవీధి గ్రామాల్లో శుక్రవారం ఎం పీపీ బోయిన కుమారి ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార దర్శకంగా, పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సకాలంలో అందించి, గడప వద్దకే ప్రభుత్వ సేవలను అందించిన సీఎం జగనన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. జగన న్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాని పిలుపుని చ్చారు. ఇందులో భాగంగా రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజరాణి, పాడేరు అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని గ్రామస్తులను అభ్య ర్థించారు. పీఏసీఎస్ చైర్మన్ వంతల అరుణ్‌కుమార్, సర్పంచ్ సుబద్ర, ఎంపీటీసీ సభ్యురాలు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

47 మందికి వైద్య పరీక్షలు



మారేడుబాకలో ఫ్యామిలి డాక్టర్ శిబిరంలో రోగులకు పరీక్షలు చేస్తున్న డాక్టర్ నాగార్జున

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పీహెచ్‌సీ పరిధిలో మారేడుబాక గ్రామంలో శుక్రవారం ఏర్పాటు చేసిన ఫ్యామిలి డాక్టర్ శిబిరంలో 47 మం దికి సేవలందించినట్టు డాక్టర్ నాగార్జున తెలిపారు. బీపీతో బాధపడుతున్న ఎనిమిది మందికి, సుగర్ వ్యాధిగల ఆరుగురికి పరీక్షలు చేసి అవసరమైన మందులు అందజేశామన్నారు. 9 మంది గర్భి ణులు, బాలింతలకు ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చామన్నారు. హెచ్‌వి చిన్నయమ్మ, ఎంఎల్ హెచ్‌పీ సరస్వతి, ఏఎన్‌ఎం రాజులమ్మ, 104 డీఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పాడేరు : గుత్తులపుట్టు నుంచి సరఫరా అయ్యే 33 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల నిమిత్తం పాడేరు, హుకుం పేట, జి.మాడుగుల మండలాల్లో ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్టు పాడేరు విద్యుత్ శాఖ ఈఈ ఎ.వి.ఎస్.ఎం.అప్పారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో అమ్మవారి ఆలయ ప్రారంభోత్సవం



పినకిల్తారిలో కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహిస్తున్న వేదపండితులు

జి.మాడుగుల: మండలంలో వంజరి పంచాయతీ పినకిల్తారి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం , శ్రీవాణి ట్రస్ట్ నిధులు దేవదాయ, ధర్మాదాయ శాఖ సహకారంతో వేదపండితుల మంత్రోచ్ఛరణ లతో కనకదుర్గమ్మ తల్లి ఆలయ ప్రారంభోత్సవం శుక్రవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఆలయ స్థలదాతలు వంజరి ధర్మనాయుడు, పోము లమ్మ దంపతులు కాగా, అమ్మవారి విగ్రహాన్ని భీమునిపట్నం శ్రీ సద్గురు సేవా ఆశ్రమం ప్రతినిధి సాయిరాం స్వామిజీ, నర్సీపట్నానికి చెందిన భక్తుడు గొల్లంగంగ వినాయకుని విగ్రహాన్ని అంద జేసినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ముందుగా గ్రామ పురవీధుల్లో కనక దుర్గ అమ్మవారు, వినాయకుని విగ్రహాలను మేళా తాళాలతో భక్తులు ఊరేగించారు. ఆలయ ప్రాంగ ణంలో వేదమంత్రోచ్ఛరణలతో హోమం నిర్వహిం చారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్నసమారా ధన కార్యక్రమం నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి సుమారు వెయ్యి మందికి పైగా భక్తులు వచ్చి ప్రసాదాన్ని స్వీకరించి నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్ర మంలో కృష్ణాపురం పాలకపాటి గురుదేవుల ఆశ్రమ ప్రతినిధి రామానంద స్వామిజీ, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, నాయకులు వెంకట గంగరాజు, ఆలయ ధర్మకర్త వంజరి సన్యాసి నాయుడు, విశ్వహిందూపరిషత్ జిల్లా ధర్మ ప్రసార ప్రముఖ్ రీఅప్పలరాజు,ఎండోమెంట్ ఏఈటీ సతీష్‌బాబు, ఆలయ కమిటీ సభ్యులు వెంకటర మణ, గణపతి, ధర్మరాజు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం



దగ్ధమైన పూరిల్లు



బాధితులకు తక్షణ సాయమందిజేస్తున్న నేతలు

ఎటపాక: మండల పరిధిలోని చోడవరం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఓ దివ్యాంగుడి పూరిల్లు దగ్ధమైంది. శుక్రవారం మధ్యాహ్న సమయం లో ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కావడంతో మం టలు వ్యాపించి నిమిషాల్లోనే ఇల్లంతా కాలిపోయింది. ప్రమాద సమయంలో బాధిత ముదిగొండ వెం కటేశ్వర్లు కుటుంబం కట్టుబట్టలతో బయటపడగా నిత్యావసరాలు,దుస్తులు, గృహోపకరణాలు మం టల్లో దగ్ధమయ్యాయి. బాధిత కుటుంబాన్ని సర్పంచ్ పాడియం మణి, వైఎస్సార్‌సీపీ నేతలు రమేష్, మోహ నరావు, శంకర్, సోయం, వెంకటరత్నం, రాంబాబు, నాగేశ్వరరావు,రవి, నాగేశ్వరావు పరామర్శించారు. తక్షణ సాయంగా 20కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు, రూ2వేల నగదు అందజేశారు.

వైఎస్సార్‌సీపీ నేత ప్రసాద్ మృతికి సంతాపం



జోరంగి ప్రసాద్ (ఫైల్)

గూడెంకొత్తవీధి: వైఎస్సార్‌సీపీ ఆవిర్భావం నుంచి మండలంలో క్రియాశీలకం గా పనిచేసిన సీనియర్ నాయకులు అనారోగ్యంతో మృతి చెందారు. వివరా ల్లోకి వెళితే మండలంలోని వంచుల పంచాయతీ సిరిబాల గ్రామానికి చెందిన జోరంగి ప్రసాద్(46) అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతి చెం దారు. ఆయన వైఎస్సార్‌సీపీ మండల ప్రధాన కార్యదర్శిగా గత నాలుగేళ్లుగా పనిచేస్తున్నారు. మృతుడు ప్రసాద్ భార్య జోరంగి సరస్వతీ వంచుల పం చాయతీ ఎంపీటీసీ(వైఎస్సార్‌సీపీ) గా పనిచేస్తున్నారు. ఈయన మృతికి పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, పాడేరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు తదితరుల సంతాపం తెలిపారు. వారు మాట్లాడుతూ ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. ఎంపీపీ బోయిన కుమారి, మండల పార్టీ అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కుందేరి రామకృష్ణ, నాయకులు, పలువురు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

ఘనంగా విగ్రహాల ప్రతిష్ట



బోయపాడులో ప్రతిష్ఠించిన గంగాలమ్మ తల్లి, పోతురాజుబాబు విగ్రహాలు

రాజవొమ్మంగి: మండలం లోని బోయపాడు గ్రామం లో నూతనంగా నిర్మించిన ఆలయంలో గిరిజనుల ఆరాధ్యదైవం గంగాలమ్మ అమ్మవారు, పోతురాజు బాబు విగ్రహాలను భక్తిశ్ర ద్ధలతో శుక్రవారం ప్రతి ష్ఠించారు. ఈ సందర్భం గా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహిం చారు. గ్రామానికి చెందిన భక్తులు కాకురు బాలరాజు, సత్యవతి దంపతుల ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. వేదపండితులు ధనుకొండ ధనుంజయశర్మ, సాయి శర్మలు వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జరిపించారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది.